క్లుప్తంగా

ఇందిరమ్మ సర్వేను పరిశీలించిన చైర్మన్



సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, కమిషనర్ వేణు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కమిషనర్ చింతా వేణు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇందిరమ్మ యాప్‌లో వివరాలు పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇమ్మడి రామారావు, ఆర్‌ఐ ప్రదీప్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన

- ఘనంగా పీఆర్‌టీయూ వనసమారాధన

కారేపల్లి: ఐక్యతతోనే హక్కులను సాధించుకోగలుగుతామని పీఆర్‌యూటీ జిల్లా అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకురాలు విజయనిర్మల తెలిపారు. శనివారం కారేపల్లి మండలం ఊట్కూరు స్టేజీ మామిడితోటలో నిర్వహించిన మండల పీఆర్‌టీయూ వనసమారాధనలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్‌టీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. అంతకుముందు ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అంత్యాక్షరీ, కుర్చీలాట, పాటల పోటీలు నిర్వహించి.. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, మంగీలాల్, రంగారావు, శంకర్, లక్ష్మణ్, పద్మావతి, విజయ్‌కుమార్, రత్నకుమార్, వెంకటేశ్వర్లు, ఎండీ బాబు, జాకీర్‌బాబా, సుబ్బారావు, రమణ, అమృత తదితరులు పాల్గొన్నారు.

'మిషిక చారిటీ ట్రస్ట్' ప్రారంభం

కారేపల్లి: సింగరేణి కాలరీస్ కార్మికుడైన తన తండ్రి వాంకుడోత్ గోబ్రియా లక్ష్యం నెరవేర్చేందుకు.. మిషిక చారిటీ ట్రస్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు కారేపల్లి మండలం వెంకిట్యాతండా గ్రామానికి చెందిన.. చండీగర్ యూనివర్సిటీ సోషల్ సైన్స్ మేనేజ్‌మెంట్ రీసెర్చ్‌లో సైంటిస్ట్‌గా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం కారేపల్లిలో ఈ స్వచ్ఛంద సంస్థ నూతన క్యాలెండర్‌ను మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ ప్రారంభించి మాట్లాడారు. వేతనంలో సగం డబ్బును సేవా సంస్థ ద్వారా సేవ చేయడం అభినందనీయమన్నారు. ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన కొత్తతండాకు చెందిన నిరుపేద విద్యార్థినికి రూ.40వేలు సాయం అందించారు. కార్యక్రమంలో లైవ్ జిల్లా ఇన్‌చార్జ్ బాలునాయక్, రియల్టర్ వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న జితేందర్‌రెడ్డి

చింతకాని: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బస్వాపురంలో ప్రారంభించిన రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హామీల అమలులో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు, జిల్లా కోశాధికారి రవి, మండల అధ్యక్షులు శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు రగ్గులు పంపిణీ

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం కేజీబీవీలోని విద్యార్థినులకు జీసీడీఓ అజిత శనివారం రగ్గులు పంపిణీ చేశారు. కేజీబీవీలో 315మందికి రగ్గులు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

తల్లాడ: ఈ నెల 15న ఆదివారం ఖమ్మంలో జరిగే ఆటో మోటార్ కార్మికుల ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆటో అండ్‌మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్‌మియా అన్నారు. తల్లాడలో ఆయన శనివారం మహాసభల విజయవంతం చేయాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్మికుల సమస్య పరిష్కారానికై చేపడుతున్న సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి నరసింహారావు, కాంపాటి పుల్లారావు, బడే, నాగముర‌ళి, సైదా పాల్గొన్నారు.

మెస్‌చార్జీల పెంపు హర్షణీయం

అన్ని వసతి గృహాల్లో నూతన డైట్ మెనూ ప్రారంభం



చింతకాని: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఎస్‌ఓ చందన్ కుమార్



వైరారూరల్: ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్, నాయకులు

మధిర: గురుకుల వసతి గృహాల్లో మెస్ చార్జీల పెంపు హర్షణీయమని మధిర తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు తెలిపారు. స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ వసతి గృహంలో మెస్ చార్జీల పెంపు, ఏకీకృత కామన్ మెనూ ప్రవేశపెట్టడాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు, తల్లిదండ్రులకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని నూతన మెనూ విధానాన్ని ఆవిష్కరించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అక్కడ ఏర్పాటుచేసిన ఆర్ట్ గ్యాలరీని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాములు, పేరెంట్స్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రమణ, ఉమారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

● చింతకాని: మండలంలోని నాగులవంచలో ఉన్నటువంటి సమీకృత బాలుర వసతి గృహంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ కార్యక్రమాన్ని జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి చందన్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి కొత్తా వెంకటేశ్వరరావు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

● వైరారూరల్: ముసలిమడుగు మహాత్మా జ్యోతీబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించి ఫ్లెక్సీనఆవిష్కరించారు. విద్యార్థినులు, తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. చదువుతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో వైరా మండల ప్రత్యేకాధికారి కస్తాల సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● ఏన్కూరు: స్థానిక గురుకుల విద్యాలయంలో కామన్ మెనూ డైట్‌చార్ట్‌ను శనివారం మైనింగ్‌శాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి ఆర్.సాయినాథ్ ప్రారంభించారు. విద్యార్థులతో భోజనం చేసి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏటీపీ సునీల్, వేము రాజు పాల్గొన్నారు.

● కొణిజర్ల: మండలంలోని బస్వాపురంలో గల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కామన్ డైట్ మెనూ చార్ట్‌ను డీఆర్‌డీఏ పీడీ ఆర్ సన్యాసయ్య ప్రారంభించి, బాలికతో భోజనం చేసి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి పెట్టాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్, ఎంఈఓ అబ్రహం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

● కారేపల్లి: కారేపల్లిలోని మైనారిటీ బాలికల గురుకులం (వైరా గర్ల్స్-1)ను డీసీఓ, మండల ప్రత్యేకాధికారి గంగాధర్, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ కిషోర్‌లు సందర్శించారు. కారేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్, కవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇల్లందు సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, గాంధీనగర్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలతో పాటు, ఉసిరికాయపల్లి, రేలకాయలపల్లి, మేకలతండా ఆశ్రమ పాఠశాలలను ఎంపీడీఓ సురేందర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

● సత్తుపల్లిటౌన్/సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ వసతీగృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం పెంచిన నేపథ్యంలో శనివారం హాస్టళ్లల్లో పండుగా వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, గురుకుల, మైనార్టీ వసతి గృహాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. బీసీ హాస్టల్‌లో ఐడీసీ డీఈఈ నాగేశ్వరరావు, మైనార్టీ పాఠశాలలో జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, డీపీఓ ఆశాలత, గిరిజన హాస్టల్‌లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ నూతన మెనూ ప్రారంభించారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● పెనుబల్లి: గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అడవిమల్లేల సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం భోజన సదుపాయాన్ని ఆయన శనివారం పరిశీలించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మెనూ చార్ట్‌ను ఆర్‌డీఓ ఎల్ రాజేందర్, మండల ప్రత్యేక అధికారి సునీత ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గురుకుల పాఠశాలల వ్యవస్థాపకుడు శంకరన్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. పిల్లలకు సరిపడా బాత్రూంలు లేవని, కోతుల బెడద ఉందని ఆర్‌డీఓకి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కనకదుర్గ, ఏసీడీపీఓ రత్నమ్మ, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: మైనార్టీ పాఠశాలలో జిల్లా అధికారులు సునీల్‌రెడ్డి, ఆశాలత



ఏన్కూరు: డైట్‌చార్ట్‌ను ఆవిష్కరిస్తున్న మండల ప్రత్యేక అధికారి సాయినాథ్



మధిర: మాట్లాడుతున్న తహసీల్దార్ రాంబాబు



కల్లూరు గురుకులంలో మెనూ చార్ట్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌డీఓ రాజేందర్



కొణిజర్ల: గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో భోజనం చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ సన్యాసయ్య



కారేపల్లి: ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేందర్



పెనుబల్లి: భోజనం చేస్తున్న మట్టా దయానంద్

వసతి గృహాలు తనిఖీ



వల్లభిలోని వసతి గృహంలో స్నానపుగదులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ముదిగొండ: మండలంలోని వల్లభిలోని బాలుర వసతిగృహం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి శనివారం తనిఖీ చేశారు. వసతిగృహం, ఆశ్రమ పాఠశాలల్లో వసతులను పరిశీలించారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. నీటి వసతి, స్నానపు గదులు, మరుగుదొడ్ల సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో వల్లభి బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం శివాజీ, ఎస్సీ బాలుర వసతిగృహం వార్డెన్ మురారిలు పాల్గొన్నారు.

మీనవోలు హాస్టల్‌లో..



మీనవోలు హాస్టల్‌లో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నారాయణ

ఎర్రుపాలెం: మండలంలోని ప్రభుత్వ హాస్టళ్లను శనివారం మండల ప్రత్యేకాధికారి కేవీ నారాయణ, తహసీల్దార్ ఉషాశారద, ఎంపీడీఓ సురేందర్, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి అబ్దుల్ అలీమ్, తదితర అధికారులు పరిశీలించారు. సమస్యలపై విద్యార్థులతో మాట్లాడారు. కాసేపు తల్లిదండ్రులతో మాట్లాడి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, కేజీబీవీ సూపరింటెండెంట్ సరిత, హాస్టల్ వార్డెన్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

17న సెమీ క్రిస్మస్ వేడుకలు

సత్తుపల్లిరూరల్: ఈ నెల 17న సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్(ఎన్‌సీసీ) ఆధ్వర్యాన నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపు నిచ్చారు. శనివారం సెమీ క్రిస్మస్ వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్, చెన్నారావు, చెన్నారావు, వేణుపాల్, వరప్రసాద్, శ్యామ్‌సన్ పాల్గొన్నారు.

రాజీ మార్గమే.. రాజమార్గం



రాజీదారులకు మొక్క అందిస్తున్న శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: రాజీపడటం వల్ల ఇరుపక్షాలకు సమన్యాయం, కాలం, డబ్బు ఆదా అవుతుందని రాజీయే రాజమార్గమని సత్తుపల్లి 6వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం సత్తుపల్లి కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్ న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. రాజీపడి అవార్డు పొందితే అది సుప్రీంకోర్టు తీర్పుతో సమానమన్నారు. ప్రజలకు మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నంతరం రాజీపడిన కక్షిదారులకు మొక్కలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ సెక్రటరీ ఎం.రమేష్, సీనియర్ సివిల్‌జడ్జి షేక్ మీరాఖాసీంసాహెబ్, జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె అయేషాసరీన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వడ్డి లావణ్య, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, ఏఓ రవికుమార్, సీఐ టి.కిరణ్, న్యాయవాదులు శ్రీధర్, రామనర్సింహారావు, కిరణ్మయి, కక్షిదారులు పాల్గొన్నారు.

మధిర కోర్టులో 1,029 కేసులు పరిష్కారం..

మధిర: మధిర కోర్టులో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా మొత్తం 1,029 కేసులు పరిష్కారం అయ్యాయి. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 489 కేసులు పరిష్కారం కాగా.. రూ.1,53,780 జరిమానా విధించారు. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 540 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి టి.కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. కేసులకు సంబంధించి రాజీ మార్గమే రాజీమార్గమని తెలిపారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ భద్రయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతులకు అండగా సీపీఐ

ఏన్కూరు: రైతులకు అండగా సీపీఐ ఉంటుందని ఆ పార్టీ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో రైతుసంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం ప్రారంభించి మాట్లాడారు. రైతుల సమస్యలకై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు అమరేని వీరభద్రం, భూషయ్య పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ధర్నా

వైరా: మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న కలెక్టర్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు తోట నాగేశ్వరరావు, అనుమోలు రామారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో మహిళలు అప్పులు చేసి విద్యార్థులు వంట వండి పెడుతుంటే ప్రభుత్వం ఇంత వరకు బిల్లులు మంజూరు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు రమణ, వర్కర్లు ప్రమీల, రూప, అంజుమ్, మాధవి, ఖాదర్‌బీ పాల్గొన్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సంఘీబావం ప్రకటిస్తున్న మున్నూరు కాపులు

వైరా: తెలంగాణ ప్రభుత్వం తక్షణమే మున్నూరు కాపు రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసి మున్నూరు కాపులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్‌జేసీ (గుండాల) కృష్ణ, కొత్తా సీతారాములు డిమాండ్ చేశారు. శనివారం వైరాలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామ గ్రామాన నూతన కమిటీలు ఏర్పాటు చేసి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కమిటీల ఏర్పాటుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రంగారావు, సీతారాములు, సంతోష్, నాసారయ్య, సైదారావు, రవి, నరేందర్, సురేష్, లక్ష్మణ్, కృష్ణార్జునరావు, శ్రీనివాస్, రవితేజ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'సాయిస్ఫూర్తి'లో ముగిసిన వర్క్‌షాప్

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ) 3, 4వ సంవత్సరం విద్యార్థులకు మూడురోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. కిట్స్ కార్ట్ ఇన్నోవేషన్స్ వారి సహకారంతో రోబోటిక్స్‌తో స్మార్ట్ సెన్సింగ్ అండ్ కనెక్టివిటీ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కంపెనీ ఈసీఓ జి.సూర్యప్రకాశ్ మాట్లాడుతూ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు మంచి నాలెడ్జ్ సంపాదించి ప్రభుత్వ, కార్పొరేట్ సంస్థల్లో కొలువులు సాధించవచ్చన్నారు. విద్యార్థులు ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ రోబోటిక్స్ టెక్నాలజీ స్మార్ట్ సెన్సింగ్ అండ్ కనెక్టివిటీ అనేది రూపొందించబటంలో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, ఈసీఈ డాక్టర్ పాముల శేఖర్‌బాబు, వి.బి.గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మధిర: మండలంలోని రొంపిమల్ల గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మధిర నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ..

చింతకాని: మండలంలోని నాగులవంచలో ఇటీవల మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు అంబటి వీరయ్య కుటుంబాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు, నాయకులు దుర్గాప్రసాద్, సౌజన్య, శ్రీనివాసరావు, కిషోర్, భాస్కర్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మధిర: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని తెలిపారు. మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో మూడు రోజులపాటు జరగనున్న మహిళా స్కిల్ శక్తి ఉచిత బ్యూటీ శిక్షణా తరగతులను శనివారం కళాశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె ప్రారంభించారు. శ్రీనిధి కళాశాల యాజమాన్యం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కనకతార, కళాశాల చైర్మన్ అనీల్ కుమార్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయానికి వితరణ

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో నిర్మాణంలో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి పి.శ్రీను, జయలక్ష్మి దంపతులు రూ.10,116లు, దోసపాటి వీరరాఘవులు, విజయలక్ష్మి దంపతులు రూ.15,116లు, కె.చెన్నారావు, లీలావతి దంపతులు రూ.5,116లు చొప్పున శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళాలు అందించారు. మల్లికార్జునశర్మ, వెంకటేశ్వరరావు, చంద్రారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

రేజర్ల పాఠశాలకు బీరువా..

సత్తుపల్లిరూరల్: మండలంలోని రేజర్ల హైస్కూల్‌కు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా బీరువాను వితరణగా అందించారు. అదే విధంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహారం కోసం రూ.3వేలు అందించి స్వీట్లు పంపిణీ చేశారు. నిరుపేదలకు నిత్యావసరాలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, సోమిశెట్టి శ్రీధర్, పోకూరి కృష్ణప్రసాద్, గుండు శ్రీనివాసరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మాలధారుల ఇరుముడి



తల్లాడలో స్వామికి ఇరుముడి కడుతున్న అర్చకులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 200 మంది మాలధారులు ఇరుముడి కట్టుకుని శబరిమలైకు బయలుదేరి వెళ్లారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే..

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేను గురుస్వాములు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు సూరంపల్లి రామారావు, వడ్డె నారాయణరావు, గడల నరేంద్రనాయుడు పలువురు గురు స్వాములు ఉన్నారు.

కృష్ణ మందిరంలో..

తల్లాడ: తల్లాడలోని కృష్ణ మందిరంలో శనివారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి ఘనంగా జరిగింది. 41 రోజులు కఠిన దీక్ష అనంతరం ఆరు గురు స్వాములకు అర్చకులు మణికంఠ శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయం వరకు వెళ్లి స్వామిని దర్శించుకొని ఇరుముడితో శబరిమలైకు బయలు ఈ కార్యక్రమంలో గురుస్వామి బసవయ్య, కృష్ణారెడ్డి, కృష్ణ, రామక్రిష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, గోవిందరావు, రాము, ఉపేందర్, రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం

108 అంబులెన్స్ ప్రారంభం



పెనుబల్లి: 108 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నీరజాదేవి, మట్టా దయానంద్

కారేపల్లి/పెనుబల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి పీహెచ్‌సీకి మంజూరైన 108 అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు సీపీఎం జిల్లా నాయకులు భూక్యా వీరభద్రం, నాగేశ్వరరావులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. మండలంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే ఆస్పత్రిని 50 పడకల ఆస్పత్రిగా మార్చాలన్నారు. అదే విధంగా పెనుబల్లిలో 108 వాహనాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్.. పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ భూమా నాగేందర్, ఆస్పత్రి వైద్యుడు రంజింత్ కుమార్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, సురేందర్ మనియార్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీవీరప్రతాప్, ఎండీ హనీఫ్, యాకూబ్ అలీ, మజీద్ పాషా, మేదరి రాజా, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరావు, రామారావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాలను నిలిపివేయాలి



యండపల్లి గుట్టను సందర్శించిన సీపీఎం నాయకులు

మధిర: యండపల్లి గుట్టల నుంచి అక్రమంగా తరలిస్తున్న మట్టి తోలకాలను వెంటనే నిలిపివేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. యండపల్లి రెవెన్యూ పరిధిలో జరుగుతున్న మట్టి తవ్వకాలను శనివారం సీపీఎం బృందం సందర్శించి మాట్లాడుతూ.. మండల ప్రజల వారసత్వ సంపద అయినటువంటి యండపల్లి గుట్ట నుంచి అక్రమంగా మట్టిని తరలించడం సమంజసం కాదన్నారు. అంతేకాకుండా గ్రామాల మీదుగా లారీల్లో మట్టిని తరలించడం వల్ల మల్లారం, జాలిముడి, రామచంద్రాపురం తదితర గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే.. దందాను నియంత్రించేందుకు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం నరసింహారావు, మందా సైదులు, పడకంటి మురళి, మందడపు ఉపేంద్ర, షేక్ ఉద్దండు సాహెబ్, కాలసాని కృష్ణ, తేలప్రోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.